

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ మరింత ముమ్మరంగా నిర్వహించండి



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త** జిల్లాలో గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు డెకాయ్ ఆపరేషన్స్ (ఆకస్మిక తనిఖీలు) ఎక్కువగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరు వారి ఛాంబర్‌లో గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం (పిసి పిఎన్‌డిటి) అమలుపై జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్త శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు, నిర్వాహకులపై కఠిన తీసుకునేందుకు జిల్లాలో వైద్యశాలలు, స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ మరింత ముమ్మరంగా నిర్వహించాలన్నారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించడమేనన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వైద్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కమిటీ సభ్యులు, ఎన్‌జివోలు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 50 డెకాయ్ ఆపరేషన్లు చేపట్టామని, స్కానింగ్ కేంద్రాలు, వైద్యశాలల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నట్లు డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత కలెక్టర్‌కు వివరించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఉమామహేశ్వరి, మహిళా పోలీసుస్టేషన్ డిఎస్‌పి రామారావు, డెమో కనకరత్నం, ఎన్‌జివో కవితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లలో రెవెన్యూ విభాగం కృషి

### అభినందనీయం : కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరం పన్నుల వసూళ్లలో విశేష కృషి చేసిన అధికారులు, సిబ్బంది సేవలు అభినందనీయం అని కమిషనర్ సూర్యతేజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పన్నుల వసూళ్లను కమిషనర్ వివరిస్తూ... గత ఏడాది ఏప్రిల్ నెల 1 వ తేదీ నుంచి 31-03-25 వ తేదీ వరకు ఆస్థి పన్ను మొత్తం రూ. 70,14,02,787/- కోట్లు కాగా, ఖాళీ స్థలం పన్నులు రూ. 7,62,06,972/- కోట్లు, తాగునీటి కుళాయి పన్ను రూ. 9,85,83,800/- కోట్ల రూపాయలను వసూలు చేశామని తెలిపారు. ఆస్థి పన్ను, ఖాళీ స్థలం పన్నులు మొత్తం కలిపి రూ. 77,76,09,759/- కోట్ల రూపాయలను వసూలు చేసారని తెలిపారు. 31-03-25 తేదీ ఒక్కరోజునే రూ. 2.85 కోట్ల రూపాయల పన్నులను వసూలు చేసి రెవెన్యూ విభాగం సత్తా చాటుకున్నారని కమిషనర్ ప్రశంసించారు. గత ఏడాది ఆస్థి పన్ను, రూ. 58.58 కోట్లు, ఖాళీ స్థలం పన్ను రూ. 7.80/- కోట్లతో మొత్తం రూ. 66.38/- కోట్లు కాగా ఈ ఏడాది వసూళ్లలో రూ. 11.38/- కోట్లను అదనంగా వసూలు చేయడంలో డెప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ విభాగం అధికారి ఇనాయతుల్లా, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, వారితోపాటు ఇంజనీరింగ్ అధికారులు , వార్డు సచివాలయ అడ్మిన్, అమెనిటీస్ కార్యదర్శులు చురుకుగా విధులను నిర్వర్తించారని కమిషనర్ అభినందనలు తెలిపారు.

## ఆర్కిటెక్చర్ వర్కు షాప్ సమావేశం



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త** మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సెంకరణ్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అధ్వర్యంలో అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సమగ్ర శిఖ, నెల్లూరు మరియు సమగ్ర శిక్షా కార్యాలయం నందు పనిచేయుచున్న సైట్ ఇంజనీర్లకు, నోడల్ ఆఫీసర్ లకు స్టూడియో రాయ ఆర్చిటచర్ కోచ్చి, కింళ వారిచే 42 పిఎంఎస్‌హెచ్‌ఆర్ఐ పాఠశాలలకు మాస్టర్ ప్లాన్ తయారు చేసి విది విదానాల మీద వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించటం జరిగింది.

## కండలేరులో48.517 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు), ఏప్రిల్1ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో మంగళవారం ఉదయం 6 గంటలకు 48.517 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 1340 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1410 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

## రాపూరులో పెద్ద ఎత్తున ఎర్రచందనం స్వాధీనం

### ..వరిగడ్డి మోపుల చాటున తరలిస్తున్న 89 దుంగలు



**రాపూరు, ఏప్రిల్1ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని మద్దెలమడుగు వద్ద వున్న అటవీ చెక్‌పోస్ట్ వద్ద వరిగడ్డిమోపుల చాటున తరలిసుత్న ఎర్రచందనం దుంగలను మంగళవారం రాపూరు అటవీశాఖాధికారులు స్వాధీనపరచుకున్నారు. ఇందుకు సంబందించి రాపూరు అటవీరేంజ్ అధికారి రవీంద్ర బాబు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. జిల్లా అటవీశాఖాధికారి ఆదేశాల మేరకు చెక్‌పోస్టులో సిబ్బంది తనిఖీలు చేస్తుండగా వరి గడిమోపులతో వెలుతున్న ఒక మీనీలారీ వాహనాన్ని అనుమానంతో వెంబడించి దానిని తనిఖీ చేస్తుండగా వాహనం డ్రైవర్ పరారైనట్లు తెలిపారు. వెంటనే వాహనంలోని గడ్డిమోపులను కింద వేసి చూడగా అందులో ఏ గ్రేడ్‌కు చెందిన 89 ఎర్రచందనం దుంగలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకోన్నట్లు తెలిపారు. పట్టుబడిని దుంగల విలువ రూ. 15 లక్షల వరకు వుంటుందన్నారు. స్వాధీనం చేసుకున్న దుంగలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరుపతిలోని ఎర్రచందనం దుంగల గూడౌన్‌కు తరలిస్తామన్నారు. ఈ దాడులలో పలువురు అటవీశాఖ సిబ్బంది వున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 53.269 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 350, ఎన్‌ఎఫ్‌సికి 0, పెన్నా డెల్టాకు 330 , కండలేరు వరద కాలువకు100 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.894మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# ఆగని చికెన్ వేస్ట్ దందా..

### ప్రత్యేక దృష్టి సారించిన కోవూరు పోలీసులు






**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** : పర్యావరణ పరిరక్షణకు తీవ్రస్థాయిలో విఘాతం కలిగించి పరిసరాలను దుర్వాసన వెదజల్లుతున్న చికెన్ వేస్ట్ అక్రమ రవాణా చాటుమాటుగా కొనసాగుతూనే ఉంది. ఇటీవల కాలంలో కోవూరు పోలీసులు ఈ చికెన్ వేస్ట్ అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి రెండు వారాల వ్యవధిలో 4 చికెన్ వేస్ట్ వాహనాలను సీజ్ చేసి వాటిపై కేసు నమోదు చేశారు. ప్రధానంగా ఈ చికెన్ వేస్ట్ అక్రమ రవాణా, చెన్నై, బెంగుళూరు నుంచి కొనసాగుతుంది.కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి ఈ చికెన్ వేస్ట్‌పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కోవూరు సర్కిల్ పరిధిలో ఎక్కడా కూడా చికెన్ వేస్ట్ రవాణా చేయరాదని, చేస్తే వాటిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున, కోవూరు ప్రాంతాలకు వస్తున్న రెండు చికెన్ వేస్ట్ వాహనాలను కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ చికెన్ వేస్ట్‌పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కోవూరు సర్కిల్ పరిధిలో ఎక్కడా కూడా చికెన్ వేస్ట్ రవాణా చేయరాదని, చేస్తే వాటిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశారు. కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, కోవూరు పోలీసులు ఈ వాహనాలను సీజ్ చేసి కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న కోవూరు ఎఫ్‌డీవో శ్రీనివాసులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని వాహనాల డ్రైవర్లపై కేసు నమోదు చేయించారు. అనంతరం ఈ చికెన్ వేస్ట్‌ను పెన్నానది ప్రాంతంలో గొయ్యి తీసి అందులో పూడ్చేలా చర్యలు చేపట్టారు. కోవూరు నియోజకవర్గంలోని ఏ ప్రాంతంలో కూడా చికెన్ వేస్ట్ రవాణా జరగరాదని, ఇది వరకే కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సంబంధిత పోలీస్, మత్స్యశాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

ఈ నేపథ్యంలో ప్రస్తుతం చేపలు సాగుచేసే వారు చికెన్ వేస్ట్ కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఎఫ్‌డీవో శ్రీనివాసులు తెలిపారు.

# వేసవి తీవ్రత దృష్ట్యా ముందస్తు చర్యలు

**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త** వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్నిశాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ వారి ఛాంబర్‌లో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఎండతీవ్రతకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు, వడగాల్పులపై ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం ఇస్తూ గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. అన్ని ఆసుపత్రుల్లో, 108 వాహనాల్లో ఐస్‌ప్యాక్స్, ఒఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుంచుకోవాలని వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కూలీలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు, ఒఆర్‌ఎస్ ప్యాకెట్లు ఉంచాలని డ్వామా అధికారులకు సూచించారు. ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాలు, బస్సుల్లో వాటర్ క్యాన్లు ఏర్పాటుచేయాలని ఆర్‌ఎంకు సూచించారు. గ్రామస్థాయిలో డ్వాక్రా సంఘాల ద్వారా సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చేతిపంపులు సక్రమంగా పనిచేసేలా చూడాలని, ఎక్కడైనా పనిచేయకుంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ పనులకు వెళుతున్న కూలీలకు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలని జిల్లా వ్యవసాయాధికారికి సూచించారు. కరెంటు కోతలు, షార్ట్‌సర్క్యూట్ లేకుండా విద్యుత్‌శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మేతకు వెళుతున్న పశువులకు తాగునీటి దప్పిక తీర్చేందుకు నీటివసతి అందుబాటులో వున్న ప్రదేశాలను ఎంపిక చేసిన నీటితొట్టెలు ఏర్పాటుచేయాలని పశుసంవర్ధకశాఖ జేడీకి సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలు, వడగాల్పుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పత్రికలు, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సమాచార శాఖ డిడిని ఆదేశించారు. అన్నిశాఖల అధికారులు కూడా ఆయా శాఖల పరిధిలో కనీసం పది చలివేంద్రాలను ఏర్పాటు చేసి ఫొటోగ్రఫీలు పంపాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అనంతరం వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్‌వో ఉదయభాస్కర్ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ జేడీలు సత్యవాణి, రమేష్‌నాయక్, ఆర్‌టిసి ఆర్‌ఎం మురళీబాబు, విద్యుత్ శాఖ ఈఈ ఎం శ్రీధర్, డ్వామా ఎపివో కనకదుర్గా భవాని, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో ఖాదర్‌వల్లి, ఐడిఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మీ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు : ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త** బలవంతపు వాంగ్మూలంతో కాకాణిపై అక్రమ కేసు కూటమి ప్రభుత్వం కుట్ర రాజకీయాలకు పరాకాష్టఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరు వైయస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గత శనివారం వరకు నెల్లూరులోనే కాకాణి గోవర్ధన్‌రెడ్డి అయినా నోటీసులు ఇవ్వడానికి రాని పోలీసులు పండగ రోజున హైదరాబాద్‌లో కుటుంబంతో ఉన్నప్పుడు హడావుడి చేయడం, మాజీ మంత్రి టార్గెట్‌గా డైవర్షన్ పాలిటిక్స్ సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక కుట్రలు ప్రశ్నిస్తున్న వైయస్సార్సీపీని బెదిరించాలనుకోవడం అవివేకమని ప్రెస్‌మీట్‌లో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తేల్చి చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వ కుట్ర రాజకీయాలకు పరాకాష్టగా తప్పుడు వాంగ్మూలంతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పై అక్రమంగా కేసు నమోదు చేశారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఉగాది పండగ కోసం తన కుటుంబంతో కలిసి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హైదరాబాద్ వెళ్లినప్పుడు, కావాలనే ఆయన ఇంటికి నోటీసు అంటించి మర్నాడే విచారణకు రమ్మనడం అత్యంత హేయమని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆక్షేపించారు. ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే.

**నెల్లూరులో ఎప్పుడూ చూడని వికృత రాజకీయం :** నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఎప్పుడూ చూడని విధంగా సీనియర్ నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న ఈ వికృత రాజకీయాలు చూసి అన్ని వర్గాల వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కాలని కూటమి ప్రభుత్వం ఈ వికృత రాజకీయాలకు పాల్పడుతోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో ప్రజల దృష్టి మళ్లించాలని ప్రయత్నం చేస్తోంది. కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, వారి ప్రజా వ్యతిరేక పాలనను ఎప్పటికప్పుడు ఎండగడుతుంటే ఓర్చుకోలేక మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని టార్గెట్‌గా చేసుకుని ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుటుంబం దశాబ్ధలుగా నెల్లూరు రాజకీయాల్లో ఉంటోంది. అలాంటి వ్యక్తిని కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టాలని చూస్తోంది.

**మూడు నెలలుగా ప్రయత్నం :** పొదలకూరు మండలంలో క్వార్ట్ మైనింగ్‌లో మాజీ మంత్రి కాకాణిని ఎలాగైనా ఇరికించి జైల్లో నిర్బంధించాలనే కుట్రతో మూడు నెలలుగా ప్రభుత్వం నానా అవస్థలు పడుతోంది. వారం క్రితం ఒక వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు, అతన్ని బెదిరించి తప్పుడు వాంగ్మూలం తీసుకున్నారు. దాని ఆధారంగా కాకాణిపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. పైగా ఆయనకు బెయిల్ రాకుండా ఉండేందుకు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. దీనిపై కాకాణి గోవర్ధన్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో, ఆయన వేసిన క్వాష్ పిటిషన్ మీద విచారణ ఉన్న నేపథ్యంలో ఎక్కడ క్వాష్ అవుతుందోననే భయంతో ఆయనపై ఈరోజు ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. ఇంకోపక్క గోవర్ధన్‌రెడ్డి రోజూ పార్టీ ఆఫీసుకే వస్తున్నా, పరారైపోయారని మీడియాలో ప్రచారం చేయిస్తున్నారు. ఏరోజుకారోజు ఈరోజే అరెస్ట్ చేస్తారని కూటమి నాయకులు తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు.

**దురుద్దేశంతోనే నోటీసుల ప్రహసనం :** ఉగాది పండుగను కుటుంబంతో కలిసి జరుపుకునేందుకు కాకాణి గోవర్ధన్‌రెడ్డి హైదరాబాద్ వెళ్లిన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు, కావాలనే పండగ రోజు, ఆదివారం సాయంత్రం 6.30 గం. సమయంలో నెల్లూరులో ఆయన ఇంటికి వెళ్లారు. నోటీస్ ఇచ్చే నెపంతో తాళాలు పగలగొట్టి, ఇంటి గోడలు దూకే ప్రయత్నం చేశారు. చివరికి ఇంటి గోడలకు నోటీస్ అంటించి, మర్నాడు (సోమవారం) ఉదయం విచారణకు హాజరు కావాలని అందులో నిర్దేశించారు. నిజానికి శనివారం వరకు ఆయన ఇక్కడే ఉన్నా నోటీసులు ఇచ్చేందుకు పోలీసులకు తీరిక లేదు. కావాలని పండగ రోజు ఆయన్ను ఇబ్బంది పెట్టాలనే కుట్రతోనే హడావుడి చేసి వెళ్లారు. కాకాణి పారిపోయాడని ప్రచారం చేసుకుంటున్న కూటమి నాయకుల నోళ్లు మూయించడానికి ఆయన హైదరాబాద్‌లో కుటుంబంతో కలిసి పండగ చేసుకుంటున్న ఫొటోలను 7.30 గంటలకు అన్ని మాధ్యమాలకు విడుదల చేశారు. దీంతో హైదరాబాద్ వెళ్లిన పోలీసులతో బుధవారం తనకి వేర్వేరు పనులున్నాయని, గురువారం వస్తానని చెప్పినా వినుకోకుండా 24 గంటల్లో విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చి వచ్చారు. గురువారం నెల్లూరులోనే ఉంటారు. నోటీసులు గురించి కాకాణితో మాట్లాడినప్పుడు బుధవారం సాయంత్రానికి లేదా గురువారం ఉదయం కల్లా నెల్లూరులో అందుబాటులో ఉంటానని స్పష్టంగా చెప్పారు. కావాలంటే పోలీసులు గురువారం నెల్లూరు రావొచ్చని చెప్పారు. ఇలా అక్రమ కేసులు బనాయించి వైయస్సార్సీపీ నాయకులను, కార్యకర్తలను అడ్డుకోవాలని చూడటం అవివేకమే అవుతుంది. కాగా, తాము ఇలాంటి అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు.

# కావలి ఎమ్మెల్యే ని సత్కరించిన బేడ బుడగజంగాల నేతలు

**కావలి, ఏప్రిల్01 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యేని మంగళవారం బేడ బుడగజంగాల నేతలు కలిసి ఘనంగా సత్కరించారు. కావలి ముసునూరులోని ఎమ్మెల్యే నివాసంలో వారు ఆయనను కలిశారు. ఎస్సి జాబితాలో బుడగజంగాలను చేరుస్తామని ముఖ్యమంత్రి చంద్రాబాబునాయుడు హామీ ఇచ్చారని అందుకు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. కావలి బేడ బుడగజంగాల నాయకుడు శివలింగం ఏడుకొండలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దగుమాటిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. బుడగ జంగాలకు అండగా నిలుస్తున్నందుకు కూటమి ప్రభుత్వాన్ని వారు అభినందించారు. టిటిపి కార్యాలయంవద్ద బాణాసంచా పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## ప్రపంచ ఓరల్ హెల్త్‌డే




**సీతారామపురం ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** ప్రపంచ ఓరల్ హెల్త్‌డే మాసోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది.పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ .స్వప్న , ఉదయగిరి పిహెచ్‌సి దంతవైద్యనిపుణులు హానిప్‌సల్మా మాట్లాడుతు సిబ్బంది అందరు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్ధులకు ఓరల్ హెల్త్ గురించి అవగాహన కల్పించాలని అన్నారు.దంత సమస్యలు రాకుండా ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు.దంత సమస్యలు ఉన్నవారు ప్రతి మంగళవారం సీతారామపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి దైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. అనంతరం ప్రపంచ హెల్త్ పై పలు నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు,ఎంఎల్‌హెచ్‌పిలు, తదతరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు



**వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు గత నెల 17వ తేదీ నుండి ప్రారంబమై నేడు ఏప్రిల్ 1వ తేదీ బుధవారంతో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. సంవత్సర కాలం పాటు విద్యార్ధులు కష్టపడి చదివిన చదువును మూడు గంటల కాలంలో పరీక్షించుకున్నారు. రాత్రి పగలనకా కష్టపడి చదివారు, చివరి పరీక్ష అయిపోగానే ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా బయటకు పరుగులు తీశారు. పరీక్షలు చక్కగా రాశామంటూ ఉత్సాహాన్ని వ్యక్తపరిచారు. బయటకు రాగానే శీతల పానీయాలు, ఐస్ క్రీమ్స్ కొనడానికి ఆనందోత్సవంతో వెళ్లారు. ఒకరికి ఒకరు స్నేహ బంధాన్ని గుర్తు చేసుకుంటూ కరచాలనం చేసుకుని బయల్దేరారు. పాఠశాల ఉపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్ధులు పరీక్షలు భాగా రాశారన్న సంతోషంతో పిల్లలను అభినందించారు. సంవత్సర కాలంగా ఎంతో కష్టపడి చదివి ఈ పరీక్షలు రాశామన్న సంతృప్తితో విద్యార్ధులు మంచి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. పరీక్షలు ఎంతో ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ పరిశోధనరెడ్డి తెలిపారు. ఈ పరీక్షల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై వీర ప్రతాప్ తన సిబ్బందిని ఆయా పరీక్ష కేంద్రాలలో నియమించారు. విద్యార్ధులు పరీక్ష అనంతరం తమ తమ స్వగృహాలకు బయలుదేరి వెళ్లారు.

## ఘనంగా మారెమ్మ సహిత తాళ్ల పరమేశ్వరికి పొంగళ్ళు



**ముత్తుకూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**మండలంలోని ముత్తుకూరు పంచాయితీ లోని యాదవ వీధిలోని గ్రామ దేవత అయిన మారెమ్మ సహిత తాళ్ల పరమేశ్వరికి పొంగళ్ళు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక టిడిపి నాయకులు ఈదూరు రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా యాదవ వీధి కులస్తులు అమ్మవారికి ఘనంగా పొంగలి పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారికి సద్ది, సలిపిండి, పానకాలు నైవేధ్యాన్ని సమర్పించారు. తదుపరి గంగ పెట్టోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పెదగొల్ల నాగేశ్వరరావు, సుంకర వెంకటేశ్వర్లు, బుల్లితెర శ్రీనివాసులు, కమిటీ నెంబర్లు పి రాము, ఎం సీనయ్య, డి ప్రసాద్, ఏం. శివ ప్రసాద్, సి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణి చేరిన ఐటీడిపి
## నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు రసూల్



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశ ఆదేశాలతో రాష్ట్ర మంత్రి డా పి. నారాయణ సూచనలతో ఏడో డివిజన్ 159 బూత్ నందు పెన్షన్ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ కళ్యాణి, సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఐటీడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ రసూల్ పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ చేస్తున్న ఎంపీడీవో



**విడవలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో నగేష్ కుమారి విడవలూరు మండలం కంచరపాలెం గ్రామంలో పెన్షన్ దారులకు పెన్షన్ల పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చెప్పిన సమయం, తేదీన వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, వివిధ రకాల పెన్షన్లను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేగవంతంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## వేగవంతంగా పెన్షన్ల పంపిణీ



**విడవలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన గ్రామంలో పంచాయతీ కార్యదర్శి హరి ప్రసాద్ పెన్షన్ దారులకు వేగవంతంగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో నగేష్ కుమారి ఆదేశాలతో మంగళవారం ఉదయం నుండి ఇంటింటికి వెళ్లి పెన్షన్లను అందజేశారు. పెన్షన్ దారులు పెన్షన్లను అందించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## మిక్కిలింపేటలో పెన్షన్ పంపిణీ



**కొడవలూరు, విడవలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండలంలోని మిక్కిలింపేట పంచాయతీలో పెన్షన్ దారులకు గ్రామ సర్పంచ్ కోదూరు చంద్రశేఖర్ రెడ్డి, ఈస్టర్ ఛానల్ గండవరం బిట్టు 2 నీటి సంఘం అధ్యక్షులు కోదూరు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ దాసరి లావణ్య, వెటర్నరీ అసిస్టెంట్ దేగ సుభాషిని పెన్షన్ల పంపిణీ చేశారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం పెన్షన్ దారులకు అందిస్తున్న పెన్షన్లను మంగళవారం అందజేసినట్లు సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు మహేష్, ఉక్కల నరసింహులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వం ఐడికార్డు పంపిణీలో కుమ్ములాట

**విడవలూరు,ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో పూర్తిగా విఫలమయిందని ఆ పార్టీ నాయకులు బహిరంగంగా మాట్లాడడం, సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తుంది. విడవలూరు మండలంలో ఇప్పటికే వందల టిడిపి పార్టీ సభ్యత్వాలు నమోదు కొరకు ఒక్కొక్కరికి దగ్గర వంద రూపాయలు చొప్పున వేలు వసూలు చేసి సభ్యత్వ కార్డులు ఇవ్వకపోవడం టిడిపిలో వర్గ పోరు జోరుగా మొదలైంది. ఇప్పటికే మండలంలో వందల సంఖ్యలో సభ్యత్వ కార్డులు వచ్చిన డబ్బులు ఖర్చు పెట్టుకున్న వారికి ఇవ్వకపోగా వివాదాలకు దారితీస్తుందని టిడిపి నేతలు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. టిడిపి సభ్యత్వ నమోదు ఐడి కార్డులు ఇవ్వకపోవడంతో కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఈ సమస్య పరిష్కారం ఎలాంటి పరిస్థితికి నెలకొంటుందో వేచి చూడాల్సిందే.

## ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**అనంతసాగరం, ఏప్రిల్1,ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం లో మంగళవారం 94శాతం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశామని మండల అభివృద్ధి అధికారి పి.ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన ఇనగలూరు, గౌరవరం లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మండలంలో 6054గాను 5724 మందికి వృద్ధాప్య , వితంతు వికలాంగ పెన్షన్లు అందజేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉదయం నుంచి సచివాలయ సిబ్బంది , ప్రజా ప్రతినిధులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. మంగళవారం పెన్షన్లు తీసుకోని వారు బుధవారం వచ్చితీసుకోవచ్చన్నారు. ఈయన వెంట సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చీరలు పంపిణీ



**అనంతసాగరం, ఏప్రిల్1,ప్రభాతవార్త:** మండలంలోని పాతాళపల్లిలో చల్లా రమణారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచాలపల్లి మాజీ సర్పంచ్ చల్లా సుబ్బారెడ్డి మనవరాలు చల్లా లోక్‌నాథ్‌రెడ్డి-సుష్మారెడ్డిల కుమార్తె కృత్తిక రెడ్డి చేతుల మీదుగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ వారు మాట్లాడుతూ భారత మాజీ ఉపరాష్ట్ర పతి ముప్పవరపు వెంకయ్యానాయుడు అనుచరుడు, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు చల్లా రమణారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో చల్లా ధనలక్ష్మమ్మ, వరికూటి వెంకటరమణమ్మ, పుల్లారెడ్డి , కలువాయి పద్మమ్మ జనార్ధన్‌రెడ్డి, చల్లా రమణారెడ్డి చారిటబుల్‌ట్రస్‌ట ఫౌండర్, చైర్మెన్ నోటి తిరుపతమ్మ, మస్తాన్‌రెడ్డి, వృద్ధులు, ప్రజలు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఘన సన్మానం




**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్యను మంగళవారం కోవూరు మండలానికి సంబంధించిన పశు వైద్యులు , పశు సహాయకులు శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల నెల్లూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ అది. కారుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ కృష్ణమౌర్య ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయ నను సన్మానించారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఈ సందర్భంగా వారు ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ షబానా, డాక్టర్ ప్రీతి సాల్మన్, పశు సహాయకులు ఉన్నారు.

## ఆత్మకూరులో నగలు చోరీ

**ఆత్మకూరు,ఏప్రిల్1ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని ఒక బంగారు దుకాణం వద్ద సోమవారం రాత్రి సినిమాఫక్కీలో చోరీ జరిగింది. 50గ్రాముల బంగారం, 4కిలోల వెండి సుమారు 15వేల రూపాయల నగదు చోరీకి గురైంది. బాధితుడు పోలీసులకు అందించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఆత్మకూరు పట్టణంలో బస్టాండ్ సమీపంలో రమణమూర్తి అనే వ్యాపారి బంగారు దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. రోజువారీగా షాపులో ఉన్న 50గ్రాముల బంగారు, 4కిలోల వెండి, నగదును ఒక సంచిలో వేసుకొని బయట ఉంచి షట్టర్ తాళం వేయబోగా ఈ సమయంలో గుర్తుతెలియని దుంగుడు సినిమా పక్కీలో ఈ సంచిని తీసుకొని కొంతదూరం వెళ్ళగా మరొక దుండగుడు కూడా స్కూటర్‌వైపు వెళుతున్న అతినికి జతకలిశాడు. దాంతో తాను రెప్పపాటులో జరిగిన ఈ చోరీకి ఖంగుతిని హుటాహుటిన పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి సమాచారం అందించానన్నారు. దీంతో సిఐ గంగాధర్‌రావ్ షాపు దగ్గరకు చేరుకొని సంఘటన వివరాలు తెలుసుకొని చోరీకి పాల్పడిన నిందితుల కోసం 4టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

## జాతీయ బ్యాంకులు సర్‌చార్జ్ పేరిట దోపిడిని అరికట్టాలి
## దళిత సంఘర్షణ సమితి ధర్నా




**కావలి, ఏప్రిల్01 ప్రభాతవార్త :** జాతీయబ్యాంకులు సర్‌చార్జ్ పేరిట చేసే దోపిడీని అరికట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అద్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. మంగళవారం కావలి ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో దళితసంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కావలి ఆర్డీఓ వంశీకృష్ణకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల సర్‌చార్జ్ పేరిట జాతీయబ్యాంకులు దళిత, గిరిజన, బడుగువర్గాలను ఆర్ధికంగా దోపిడీ చేస్తున్నాయని దుయ్యబట్టారు. ఒకప్పుడు జాతీయబ్యాంకులు పేదవారికి రుణాలిచ్చి మాజీ ప్రధాని ఇందిరాగాంధి సాయంతో ఎంతో మంది బడుగువర్గాలు అభివృద్ధికి చేయూతనిచ్చాయని తెలిపారు. అలాంటి బ్యాంకులు ఇప్పుడు దోపిడీకేంద్రాలుగా మారాయన్నారు. మూడుసార్లు ఎటిఎం ద్వారా డబ్బులు తీసుకున్న తర్వాత ఆ పైన అలాంటి లావాదేవీలకు 50 రూపాయలను అకౌంట్లో కట్‌చేస్తున్నారన్నారు. సంవత్సరం నుండి లావాదేవీలు జరపడంలేదని సంవత్సరానికి 1000 రూపాయలు వంతున కట్‌చేస్తున్నారన్నారు. ఉపాధికూలీల డబ్బులు బ్యాంకుల్లో పడితే సగానికి సగం ఇస్తున్నారన్నారు. అలాగే, గ్యాస్ సబ్సిడి డబ్బులు కూడా కట్‌చేసుకుంటున్నారన్నారు. పేదవారు బ్రతికేపరిస్థితి లేకుండా జాతీయబ్యాంకులు దోపిడీ చేస్తున్నాయన్నారు. ఈ ఏడాది 2024-2025కుగాను 96వేల కోట్లు సర్‌చార్జ్‌లపేరిట వసూలుచేసి పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలకు ఇస్తున్నారన్నారు. వారు డబ్బులు ఎగ్గొట్టి ఇతరదేశాల్లో ఉంటున్నారన్నారు. పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలు కింగ్‌విషర్, వీడియోకాన్ సంస్థలకు ఇచ్చి ఇంగ్లాండ్, ఫిన్‌లాండ్, థాయ్‌లాండ్‌లలో వారు అమ్మాయిలతో జల్సాలుగా తిరుగుతున్నారన్నారు. కాకులను కొట్టి గద్దలకు వేస్తున్నారన్నారు. ఒక పక్క ప్రైవేటు బ్యాంకులు, తండల వ్యాపారస్తులు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సర్‌చార్జ్‌లు రద్దుచేయాలని, దోపిడీలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, చవుటూరి లక్ష్మయ్య, నాగబోయిన భాస్కర్, ఎం.లక్ష్మినర్సు, జడ్డా వాసు, ఆలూరి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రూ.132 కోట్ల ఫించన్ పంపిణీ



**రాపూరు,ఏప్రిల్1ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా రూ.132 కోట్ల రూపాయిల ఫించన్‌ను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా డిఆర్‌డిఏ పిడి నాగరాజ కుమారి తెలిపారు. మంగళవారం ఆమె రాపూరు మండలంలో ఫించన్‌ల పంపిణీనీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు ఫించన్‌దారుల నివాసానికి వెల్లిన పిడి వారికి ఫించన్‌లు పంపిణీ చేయడంతో పాటు ప్రతి నెల ఫించన్‌లు సిబ్బంది వారి నివాసాల వద్దకే వచ్చి ఇస్తున్నారా లేదా అన్న విషయాలను ఆరా తీశారు. సిబ్బంది ప్రతి నెల తమ నివాసాల వద్దకే తెల్లవారుజామునుండి ఫించన్‌లు ఇస్తున్నట్లు ఫించన్‌దారులు తెలిపారు. అనంతరం ఆమె రాపూరు సంఘమిత్ర కార్యలయంలో విఓఎలకు సమీక్ష నిర్వహించి ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు కృషి చేయాలని, ఎప్పటికప్పుడు వారికి ఇచ్చిన సర్వేలను పూర్తి చేయాలని సూచించారు. అనంతం విలేఖర్లతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 3లక్షల 6 వేల మందికి 132 కోట్ల ఫించన్‌ను వారి నివాసాల వద్దనే పోదుపు విఓఎలు,అంగన్‌వాడీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది ఎటువంటి అవినీతికి తావులేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం స్పౌజ్ ఫించన్‌లు అనగా కుటుంబంలో భర్త చనిపోతే బార్యకు, బార్య చనిపోతే భర్తకు అదే నెలలో ఫించన్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈమె వెంట రాపూరు ఏపియం రాధ,పలువురు విఓలు వున్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



**అల్లూరు,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** అల్లూరు క్రిస్టియన్ పేట లో నివాసం ఉంటున్న దండిపూడి వెంకటేష్ అలియాస్ డానియల్ 27 సంవత్సరాలు మంగళవారం ఆయన ఇంటిలోనే వికతజీవిగా పడి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది పోలీసుల వివరాల మేరకు గత సంవత్సర కాలం నుండి మృతుడు తన భార్య అయిన పావనితో కలిసి అల్లూరు గ్రామంలో కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు మృతుడు భార్య అయిన పావని సోమవారం వారి స్వగ్రాంలో శుభకార్యం ఉందని వెళ్లినట్లు అదే రోజు రాత్రి 9 గంటలకు మృతుడు అన్న దండిపూడి మోషే మృతుడికి ఫోన్ చేసి ఇద్దరు మాట్లాడుకున్నట్లు మరుసటి రోజు ఉదయం 8 గంటలకు మృతుని అన్న మృతునికి ఫోన్ చేయగా మృతుడు ఎంతటి ఫోన్ తీయకపోవడంతో ఉద్దీపగుంట గ్రామంలోని బంధువైన అమర్ ను ఇంటికి వెళ్లి చూడమనగా మృతుడు తన ఇంటిలో అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు ఎంత లేపినను మృతుడు లేవ కపోవడంతో మృతుడు అన్న అయిన మోషే కు చెప్పినట్లు అందట మోషే వచ్చి చూడగా మృతుడు తన ఇంట్లో చనిపోయి ఉన్నట్లు మృతుడి పక్కన మద్యం సీసాలు ఉన్నట్లు అతడికి మద్యం తాగే అలవాటు ఉన్నదని విపరీతంగా మద్యం తాగడం వలన చనిపోయి ఉండవచ్చు అని అల్లూరు పోలీస్ స్టేషన్లో మృతుని అన్న ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మృతుని స్వగ్రామం నిమ్మవానితిప్ప గ్రామం వాకాడు మండలం అని అల్లూరు ఎస్సై కిషోర్ బాబు తెలిపారు

## పెన్షన్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఒ



**అనుమసముద్రంపేట, ఏప్రిల్1,ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలోని కావలి యడవల్లి గ్రామంలో మంగళవారం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి పి.ప్రసన్నకుమారి తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉదయం 7గంటల నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి పెన్షన్ దారుని ఇంటికి వెళ్ళి సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా తెలుగుయువత మాజీ అధ్యక్షుడు ఏలూరు మాల్యాద్రి నాయుడు, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై బుచ్చిలో క్రైస్తవ సంఘాల నిరసన




**బుచ్చి ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** ఇటీవల అనుమానస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ మరణంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తు బుచ్చి పట్టణంలోని క్రైస్తవ సంఘాలు మంగళవారం పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇది హత్యా లేక ప్రమాదమా అన్న విషయాన్ని తేల్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్ నుండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈనిరసన కార్యక్రమంలో కావలి పట్టణంలోని వివిధ క్రైస్తవ సంఘాల బాద్యులు, పాస్టర్లు, మహిళలు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల తమ ఆవేదనను వ్యక్త పరచారారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలని క్రైస్తవ సమాజానికి రక్షణ కల్పించాలని అంటు వారు నినదించారు. ఈ సందర్బంగా క్రైస్తవ సంఘాల బాధ్యులు మాట్లాడుతు పాస్టర్ ప్రవీణ్ మృతి అనేక అనుమానాలకు తావిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వాస్తవాలను వెలికి తీయాలని అన్నారు. ర్యాలీ అనంతరం కొవ్వొత్తులు వెలిగించి మోకాళ్ళపై పాస్టర్ ప్రవీణ్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. శాంతియుతంగా తమ నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బుచ్చిపట్టణంలోని పలు క్రైస్తవ సంఘాల బాధ్యలు, పాస్టర్లు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాజేష్,దేవదానం,ఎం,బర్నబాస్, కె.రవికుమార్, కె.ప్రసాద్, ఎన్ రవికుమార్, టి ఎజ్రా, బి.వి రమణయ్య, బి .విల్సన్,బి.వి రమణయ్య, కె.శ్రీను, ఎస్కె . జాన్సన్, బుచ్చిరెడ్డిపాళెం పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్ ఉచిత శిక్షణ



**కావలిరూరల్, ఏప్రిల్01 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలు పూర్తిచేసిన విద్యార్థులకు పాలిసెట్ 2025 సంవత్సరమునకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీల్‌కు మార్ప్రియ మంగళవారం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలిసెట్ ఉచితశిక్షణ ఈ నెల 3వ తేదినుండి కావలి విశ్వోదయ బాలికల ఉన్నతపాఠశాలనందు, కావలి, రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలనందు నిర్వహించడం జరుగుతుందని తెలియచేశారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ శిక్షణలో ఉచిత మెటీరియల్, ఉచిత పరీక్షలు కూడా నిర్వహించబడడం జరుగుతుందని తెలియ చేశారు. మరిన్ని వివరములకు 9949022772, 9966797981 సెల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## కొనుగోలు కేంద్రాలతో దగా పడ్డ రైతులు
### - రైతు సంఘం నాయకులు



**ఆత్మకూరు, ఏప్రిల్1,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో సిపిఎం కార్యాలయంలో నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక సంఘ నేతలతోపాటు జిల్లా అధ్యక్షుడు పులిగుండ్ల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల ప్రభత్వం రైతుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని ధాన్యం కొనుగోలు కేంద్రాల పేరిట రైతులను మోసం చేస్తూ అధికారులే ధాన్యం కొనుగోలు చేసిన వ్యవహారంలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెట్టినట్లు చెబుతూ ఉన్న రైతులకు కల్పించాల్సిన మౌళిక వసతులు కల్పించకపోవడంతో ఆశించిన స్థాయిలో రైతులు ధాన్యం అమ్ములేకపోయారన్నారు. ధాన్యం బస్తాలు అందించలేక, తేమశాతం గుర్తింపులో తేడా కారణంగా ధాన్యం తరలించేందుకు వాహనాలు అందించేకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వానికిఇచ్చే వసతి లేక తక్కువ ధరకే దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడిందన్నారు. నిన్నటితో రబీ ధాన్యం కొనుగోలు పూర్తయి మిగిలిన ధానాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు పరిధిలో ధాన్యం కొనుగోలు విషయంలో భారీ కుంభకోణం చోటుచేసుకొని కోట్లాది రూపాయలు రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందని దీనిపై సమగ్ర విచారణ చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు జి.లక్ష్మీపతి,జిల్లా ఉపాధ్యక్షులు లక్కు కృష్ణప్రసాద్, అనంతసాగరం రైతు సంఘం కార్యదర్శి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మండలపార్టీ కమిటీ నియామకం



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కోవూరు మండల వైసీపీ మండల పార్టీ కమిటీని మంగళవారం మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రకటించారని మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యక్షుడుగా ఎస్‌కే జుబేర్ బాషా, జె. వెంకటేశ్వర్లు గౌడ్, ఎం. వినయ్ కుమార్ రెడ్డి, వై. నాగరాజు, ప్రధాన కార్యదర్శులుగా వై. ఆది నారాయణరెడ్డి, ఎం. నరసయ్య, ఏ. వెంకట శేషయ్య, ఏ. నాగరాజు, కోశాధికారిగా ఆర్. నాగా ర్జున చౌదరి, కార్యదర్శులుగా ఎన్. శ్రీనివాసులు, ఎం. వెంకటరమణారెడ్డి, బి. నాగార్జున, జి. జనార్థన్, ఎం. శరత్‌కుమార్‌తో పాటు 16 మందిని కార్యవర్గ సభ్యులుగా ఈ సందర్భంగా ఎంపిక చేశారు. నూతన కమిటిని ఏర్పాటు చేసిన ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. పార్టీని మరింత బోలపేతం చేసేలా తమవంతుగా దృష్టి పెడతామన్నారు.

## రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ ని చేయించుకోవాలి



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రభాతవార్త :** కోవూరు్లలోని రేషన్ కార్డుదారులంతా తప్పనిసరిగా ఈకేవైసీని నమోదు చేయించుకోవాలని కోవూరు తాసిల్దార్ నిర్మలానంద బాబా తెలిపారు ఈ మేరకు ఆయన కోవూరు పట్టణ పరిధిలో మంగళవారంసాయంత్రం ఆయన ఈకే వేసి నమోదు చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకేవైసీ కార్యక్రమం డీలర్ల దగ్గర ఉన్న ఈపాస్ మిషన్ లో గాని గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న వీఆర్వోల లాగిన్ లో గాని తమ ఈ కేవైసీని వారు ఈనెల 31 తేదీలాగా నమోదు చేసుకోవాలన్నారు పెండింగ్ లో ఉన్నా వారందరూ తప్పనిసరిగా ఈనెల 31వ తేదీలోగా ఈకేవైసీని నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట రేషన్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు

## పెన్షన్లను పంపిణి చేసిన ఎంపిడిఒ శ్రీదేవి



**కావలిరూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం ఆనెమడుగు గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను లబ్దిదారులకు మంగళవారం పంచాయితి కార్యదర్శి, సచివాల సిబ్బందితో కలిసి కావలి మండల ఎంపిడిఒ చేవూరు శ్రీదేవి పంపిణి చేయడం జరిగింది. అనంతరం పెన్షన్‌దారులకు ప్రతినెలా అందచేసే ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు సక్రమంగా అందుతు న్నాయా లేదా అని పెన్షన్‌దారులను అడిగి తెలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీదేవి మాటాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు లబ్దిదారులకు అందచేయడం జరిగిందని ఎవరికైనా అర్హులకు అందనట్లయితే వెంటనే తెలియచేయాలని కోరడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నివారణపై అవగాహన పెంచుకోవాలి




**కావలిరూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** సమాజంలో ప్రతిఒక్కరూ క్షయవ్యాధి నివారణకై అవగాహన పెంచుకుని ఆరోగ్యంగా జీవించాలని సామాజిక కార్యకర్త ఎం. మాలకొండారెడ్డి తెలియ చేశారు. కావలి పట్టణం వెంగయ్య గారిపాలె అంగన్‌వాడి కేంద్రం ఆవరణ ంలో మంగళవారం క్షయ వ్యాధి నివార ణపై అవగాహన సదస్సు నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎం.మాలకొండారెడ్డి పాల్గొని మాట్లాడారు. తరచుగా దగ్గు, జ్వరం వస్తున్నపుడు గళ్లపరీక్షల ద్వారా క్షయవ్యాధి నిర్ధారణ చేసుకోవచ్చని తెలియచేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతనుకూడా పాటించాలని కోరారు. క్షయవ్యాధి గాలి తుంపర్లద్వారా వ్యాప్తి చెందుతుందని తెలియచేశారు. మందులతో పూర్తిగా నయంచేయవచ్చని తెలిపారు. ఈ వ్యాధికి ప్రభుత్వం ఉచితంగా మందులు అందచేస్తుందని పోషక ఆహారనిమిత్తం 500లు నగదుకూడా ఇస్తుందని తెలియచేశారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకుని వ్యాధినిరోధకశక్తిని పెంచుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా క్షయవ్యాధిరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.పద్మ, ఉపాధ్యాయులు రాజేశ్వరి, సురేష్, అంగన్‌వాడి కార్యకర్త శ్రీకళ, మహిళలు పాల్గొన్నారు.

## మండలంలో 95 శాతం పింఛన్లు పంపిణీ




**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అన్ని కేంద్రాల్లో 7 గంటలకే ప్రారంభించారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి కోవూరు పట్టణ పరిధిలోని సాయిబాబా మందిరం, కోనేటి కయ్యలు, శాంతినగర్ మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో పరిశీలించి స్వయంగా తాను కూడా కొందరికి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఇంటికి వెళ్లి పంపిణీ చేయాలని అంగన్‌వాడీ, ఆశా , ఆరోగ్య సిబ్బందికి సూచనలివ్వడం జరిగిందన్నారు. 9346 పింఛన్లకు గానూ 8960 పింఛన్లు పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు టీడీపీ నాయకులు నాటకరాణి వెంకట్, ఎం. బాబు, రాజేష్, శంకర్, రమేష్, తదితరులు ఉన్నారు.

## వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఎండ వేడిమి రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో వృద్ధులు ఈ వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు సచివాలయం-1 పరిధిలో మంగలవారం ఎఫ్‌ఈసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో వేసవిని దృష్టిలో పెట్టుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయని, వృద్ధులు ఎవరైనా ఎండ వేడిమికి ఇబ్బంది పడుతుంటే తప్పనిసరిగా ఓఆర్ఎస్ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్న రోగుల ఇళ్లకు వెళ్లి వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## మద్రాస్ ఐఐటి సైన్సు ఎక్స్పోను సందర్శించునున్న 360 మంది జిల్లా విద్యార్థులు



**నెల్లూరు ,ఏప్రిల్1,ప్రభాతవార్త:** విద్య ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక స్థాయిలో 200 మంది సెకండరీ స్థాయిలో 160 మంది విద్యార్థులు చెన్నైలోని పెరియార్ సైన్స్ సెంటర్,గిండీ నేషనల్ పార్క్, మద్రాస్ ఐఐటి సైన్స్ ఎక్స్పోజర్ సందర్శించేందుకు ఎంపిక అవ్వడం జరిగిందని జిల్లా విద్యా శాఖ అధికారి బాలాజీరావు, జిల్లా సైన్స్ అధికారి కరుణాకర్ రెడ్డిలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు నేటి ఉదయం 5 గంటలకు చెముదు గుంట సైన్స్ సెంటర్ నుండి బయలుదేరానున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు, గైడ్ టీచర్లు అందరూ సకాలంలో చేరుకుని ఎక్స్పోజర్ విజిట్ ను జయప్రదం చేయాలనీ వారు కోరారు.

## వైభవంగా పల్లకి సేవ



**OCI కార్డ్ పోయినది**

కోవూరులోని కోనమ్మ తోటకు చెందిన కోర్సపాటి మహేష్ సాయిచరణ్ రెడ్డి. తనకు సంబంధించిన OCI కార్డును ఈనెల 30వ తేదీ కోవూరు బజాజ్ సెంటర్లో జిరాక్స్ కోసం షాపుకు వెళ్తుండగా దారిలో ఎక్కడో పడిపోయినది OCI కార్డు number A2578763. అది ఎవరికైనా దొరికితే. తన తండ్రి మోహనార్జున్ రెడ్డి (ఫోన్ నెంబర్. 6305550567) కు తెచ్చి ఇచ్చి తగు బహుమతిని పొందగలరు.

**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రదాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.

## స్వచ్ఛంద అదనపు లోడ్ క్రమబద్దీకరణ చేసుకోవాలి




**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కోవూరు విద్యుత్ శాఖ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ అదనపు లోడ్‌ను సరైన విధంగా క్రమబద్ధీకరించేందుకు ఏపీఎస్‌పీడీసీఎల్ స్వచ్ఛంద అదనపు లోడ్ క్రమబద్ధీకరణ పథకాన్ని ప్రవేశపెట్టిందని దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. రమేష్‌రెడ్డి అన్నారు. కోవూరులోని ట్రాన్స్‌కో కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నిబంధన కేవలం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. గతంలో నూరుశాతం అదనపు లోడ్ చార్జీలు చెల్లించాల్సి వచ్చేదని ప్రస్తుతం విద్యుత్ వినియోగదారులు తమ అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించేందుకు కేవలం 50 శాతం రాయితీతో చేసుకోచ్చన్నారు. ఈ అవకాశం జూన్ 30 వ తేది వరకు మాత్రమే ఉంటుందని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం ద్వారా సౌర పలకలు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్ తగ్గడమే కాకుండా తగు ఆదాయం కూడా విద్యుత్ వినియోగదారులు పొందవచ్చుని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వీటికి సంబంధించి పూర్తి వివరాలకు ఏపీఎస్‌పీడీసీఎల్ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి
### - పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు గడ్డం హనోక్



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్ర విచారణ జరిపించాలని మంగళవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ ద్వారా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వివిధ ఫెలోషిప్ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మనవి మనవి చేశారు. మార్చి 24వ తేది రాజమహేంద్రవరం కొంతమూరు వద్ద అనుమానాస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై పూర్తి స్థాయిలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా సమగ్ర విచారణ జరిపించాలని పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ప్రవీణ్ పగడాల మృతిపై చాలా క్రైస్తవులకు అనుమానాలు ఉన్నాయని వాటన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి అనుమానాలను నివృత్తి చేసి ప్రమాదం కాదు హత్యే అని తేలితే దోషులపై కట్టిన చర్యలు తీసుకొని క్రైస్తవ సమాజానికి రక్షణ కల్పించాలని కోరుతున్నామన్నారు. అలాగే సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్న ఏ సమాజానికి సంబంధిన వారైనా సరే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం హనోక్, జిల్లా అధ్యక్షులు ఆత్మకూరు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యం. జాషువా, కోశాధికారి సోడం. ఎనోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్కా సునీల్ గావాస్కర్, సహాయ కార్యదర్శులు యం. శ్యామ్, నెల్లూరు రూరల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు వెలగపల్లి. క్రాంతి కుమార్, డి. జోన, పి. భాస్కర్, ఏ. అరుణ్, ఏ. కిరణ్, ఏ. మోసెస్, డి. మోసెస్, బి. మధు, డి. దానియేలు, జి. అబ్రాహాము, కె. జాన్ పాల్, ఎన్. సంపత్, పి. జాన్ పాల్, జె. చైతన్య, పి. పాల్, ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొవిజన్‌స్టోర్‌లో అడుగుపెట్టిన మున్సిపల్ సిబ్బందికి చుక్కెదురు
### అడ్డుకున్న వ్యాపారస్తులు... వెనుతిరిగిన సిబ్బంది




కావలి, ఏప్రిల్01 ప్రభాతవార్త కావలి పట్టణం పొట్టిశ్రీరాములు సెంటర్‌లో ఉన్న ఎబిసి ప్రొవిజన్‌స్టోర్‌లోకి (కిరాణాదుకాణం) మున్సిపల్ సిబ్బంది నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు తీసుకువెళ్ళేందుకు ప్రయత్నించారు. దీంతో కావలి కిరాణామర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్సా ప్రసాద్ నాయకత్వంలో మంగళవారం కిరాణాషాపుల యజమానులు మున్సిపల్ సిబ్బందిని అడ్డుకున్నారు. తాము ప్లాస్టిక్ కవర్లను అమ్మడంలేదని షాపుల్లో జొరబడి దౌర్జన్యానికి పాల్పడవద్దని హెచ్చరించారు. తాము మున్సిపాలిటికి సహకరిస్తూ ప్రతి షాపులో ప్లాస్టిక్ కవర్లు నిషేధం, గుడ్డసంచులు వాడాలని ప్రచారం కూడా చేస్తున్నామన్నారు. పొద్దస్తమానం చిల్లరకొట్లమీదపడి వేధిస్తే ఏలా అని వారు ప్రశ్నించారు. వ్యాపారాలు లేక నానా ఇబ్బందులు పడుతుంటే మున్సిపల్ సిబ్బంది దౌర్జన్యం చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. చేతనైతే ప్లాస్టిక్ కవర్లను, గ్లాసులను తయారీ కేంద్రాలలోనే అడ్డుకుంటే సరిపోతుందని సలహా ఇచ్చారు. వ్యాపారులను ఏదో ఒక నెపంతో వేధించవద్దన్నారు. ఒక్కసారిగా యువ వ్యాపారస్తులు తిరగబడడంతో మున్సిపల్ సిబ్బంది అక్కడినుంచి పలాయనం చిత్తగించారు. ఈ కార్యక్రమంలో కిరాణా వ్యాపారస్తులు గాదంశెట్టి శేఖర్, గాదంశెట్టి వంశి, నేరెళ్ల సాయిమనోజ్, మునగనూరు తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన 10వ తరగతి పరిక్షలు



**ఆత్మకూరు, ఏప్రిల్1,ప్రభాతవార్త:** ఆత్మ కూరు పట్టణంలో మంగళవారంతో 10వ తరగతి పరిక్షలు ముగిశాయి. పట్టణం లోని మూడు కేంద్రాల్లో 10వ తరగతి పరిక్షలు పూర్తయి పరీక్షాకేంద్రాల నుండి విద్యార్థులు ఎంతో సంతోషంగా బయటికి రావడం కనిపించింది. విద్యార్థుల కోసం పరిక్షాకేంద్రాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు నిరీక్షించారు. 10వ తరగతి పరిక్షలు కావడంతో ఇటు విద్యార్థుల్లో వారి తల్లిదండ్రుల్లో కూడా పరిక్షలు జరిగినన్ని రోజులు ఆందోళనతో ఉన్నారు. నేటితో పరిక్షలు ప్రశాంతంగా ముగియడంతో ఆనందంగా పరిక్షా కేంద్రాల నుండి ఇళ్లకు తరలి వెళ్ళారు.

## నూతన పెన్షన్ పంపిణీ చేసిన ఆనం ప్రసాద్‌రెడ్డి



**సంగం ఏప్రిల్ 1 ప్రభాతవార్త** మండలం వెంగారెడ్డిపాళెం గ్రామ పంచాయితీలో నూతనంగా వచ్చిన స్పౌస్ ఫించను గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,దేవాదాయశాఖ మంత్రి సహకారంతో ఈ పెన్షన్లురావడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉదయ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ సుగుణమ్మ, తదితరులున్నారు.

## డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



**వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త** వింజమూరులోని సామాజిక జీ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మంగళవారం పరిశీలించారు. ఈనెల మొ దటి వారంలో డయాలసిస్ సెంటర్‌ను ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా ప్రారంభిం చనున్నారు. దానికి సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. నూతనంగా జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీడీఓ డాక్టర్ కార్తిక్‌తో మాట్లాడుతూ మంత్రి వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పక్కాగా చేయాలన్నారు. కొరతగా ఉన్న డాక్టర్లు సిబ్బందిని నియమించుకునేందుకు నివేదిక తయారు చేయాలన్నారు. అదే విధంగా అవసరమైన సదుపాయాలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేశారు. జిల్లా ఆరోగ్య శాఖ అధికారితో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సద్దాం, మధు, స్థానిక నాయకులు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, గణపం సుదర్శన్, కోడూరు నాగిరెడ్డి, చేబ్రోలు వసంతకుమార్, ఇతర నాయకులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అంకభూపాలపురంలో మౌళికవసతులు కల్పిస్తా

### ఫించన్లు పంపిణీలో ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం ఏప్రిల్ 1, ప్రభాతవార్త** మండలలోని అంకభూపాలపురంలో మౌళికవసతులు కల్పనకు కృషిచేస్తానని కందుకూరు ఎమె ్మల్యే అన్నారు. మంగళవారం సామాజిక పించన్లు పంపిణీ కార్యక్రమం ఎంపీ డీవో నరేంద్ర దేవ్ ఆధ్వర ్యంయలో జరిగింది. అం కభూపాలపురం, రామచంద్రాపు రంలో జరిగిన ఈ కార్యక్ర మంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రామచంద్రాపురం ,అంకభూపాల పురం గ్రామాల్లో పలువురికి సామాజిక పించన్లును లబ్దిదారుల ఇండ్లకు వెళ్లి అందచేశారు. లబ్దిదారులతో కళ్లలో ఆనందాన్ని చవిచూశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషివలన ప్రతి లబ్దిదారుడుకు ప్రతి నెలా 1న రూ.4వేలు రూపాయలు అందిస్తుండడంతో వారి ఆనందానికి అవదుల్లేవు అన్నారు. ఆయనను జీవితాంతం గుర్తుంచుకోవాలిసిన ఆవశ్యకతను గర్తుచేశారు.ఎమ్మెల్యే వెళ్లిన ప్రతిచోటా కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి సన్మానించారు.ప్రజలు పలు సమస్యలపై వినతిపత్రాలు అందచేశారు. తొలుత రామచంద్రాపురంలో పింపిణీచేశారు. పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయిని సృజనను బోధనా తీరును అడిగా తెలుసుకున్నారు. అనంతరం ఆయన అంకభూపాలపురంలో వడ్డెపాలెం, బీసీకాలనీ, ఎస్సీ కాలనీలో లబ్దిదారులుకు పించన్లు అందచేశారు. మాజీ సరంచ్ పెగడా పుల్లయ్యను పరామర్శించారు. తదు పరి రామాలయం సెంటర్‌లో ఏర్పాటుచేసిన సబావేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ గ్రామంలో మౌళిక సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ప్రధానంగా గ్రామంలో సైడు డ్రెయిన్‌లు, సీసీ రోడ్లు ఏర్పాటుకు కృషిచేస్తానన్నారు. భూసమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. పరిష్కారించాలని ఎమ్మార్వో అమీద్‌కు సూచించారు.పలువురు తాగునీరు,విద్యుత్, పించన్లు తదితర సమస్యలపై ఎమ్మెల్యేకి వినతిపత్రం అందచేశారు. అంగన్‌వాడీకేంద్రాన్ని పరిశీలించారు. సీనియర్ తెదేపా నేతలు ప్రగడా శ్రీనివాసులు, మా దాల లక్ష్మినరసింహం, మాలకొండ మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, వలేటి మధు, చెంచు శ్రీనివాసులు, బి మాల్యాద్రి, పెగడా మోహన్, లక్ష్మినారాయణ, బలరామయ్య, సిరిగిరి కొండారెడ్డి, కొంకా రమేష్,కరెంటు ఏఈ మధుబాబు, ఆర్‌డబ్లుఎస్ ఏఈ శిరీషా, హౌసింగు ఏఈ నాగరాజు, చుండి వీరయ్య పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువులకి ఆర్థిక చేయూత



**నెల్లూరు , ఏప్రిల్1 ప్రభాతవార్త విద్య :** నగరంలోని స్థానిక పెద్ద బజారు, జెండా వీధి ప్రాంతానికి చెందిన షేక్. మునీర్ తన భార్య అనారోగ్యము కారణంగా తీవ్ర ఆర్థిక ఇబందుల్లో కూరుకుని తన ఇద్దరు పిల్లలకి ఫీజులు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారన్న సమాచారం తెలియడంతో అక్షయ ఫౌండేషన్ అధ్యక్షులు అనుమకొండ నరేంద్ర నాథ్, కార్యదర్శి చెవుల నరేంద్ర బాబుల ఆధ్వర్యంలో విద్యార్థుల చదువుల కోసం రూ 20000 చెక్కును మంగళవారం ఆ విద్యార్థులు చదువుతున్న విద్యోదయ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ గారికి అందించడం జరిగింది.ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ మునీర్ ఆర్థిక పరిస్థితి తెలుసుకుని పిల్లల చదువుల కోసం ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో కరోనా సమయంలో కూడా అనేక సేవ కార్యక్రమాలు చేశామని, భవిష్యత్ లో కూడా విరివిగా సేవ కార్యక్తమాలను చేయనున్నామన్నారు. ఫౌండేషన్ కోశాధికారి వడ్లమూడి ముని వెంకట సతీష్, సభ్యులు షేక్ అల్తాఫ్, ద్వారక్ తదితరులు పాల్గొన్నారు..

## పశువుల త్రాగునీటి కోసం నీటి తొట్లకు శంకుస్థాపన



**మనుబోలు ఏప్రిల్ 1 ప్రభాతవార్త** మండలంలోని జట్లకొండూరు గ్రామంలో డిడబ్లుఎమ్‌ఏ పిడి గంగా భవానీ చేతుల మీదుగా నీటి తొట్టెల శంకుస్థాపన కార్యక్రమాన్ని మం గళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎండ కాలం దృష్ట్యా పశువులు మేకలు, ఇతర జంతువుల దాహార్తిని తీర్చేందుకు జిల్లాకు 964 తొట్లను నిర్మాణం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారని మొదటగా ఈ గ్రామంలో మొదలు పెట్టామని తెలిపారు.ప్రతి మండలం ప్రతి గ్రామ పం చాయితీలోను తొట్టెలను నిర్మించాలని ఈ తొట్టెల నిర్మాణం ఒక వారంలోపు పూర్తి చేయాలని తెలియ జేశారు. మనుబోలు మండలంలోని 11 పంచాయితీలలో 27 తొట్టెలు మంజూరు అయ్యాయయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఎంపిడిఒ జలజాక్షి, ఎపిఒ రాజమ్మ,మన్నెమాల బాస్కర్‌రెడ్డి, వెందోటి బాస్కర్‌రెడ్డి, టిఏ గురప్ప పంచాయితీ సెక్రటరీ చెంచు ప్రసాద్ పాల్గోన్నారు.

## మోటార్లు దొంగలు అరెస్టు

**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలం ఎస్సై వీరేంద్రబాబు తన సిబ్బందితో కలిసి నిఘా పెట్టి మంగళవారం ఐదు మంది మోటారు దొంగలను పట్టుకున్నారు. వారిని విచారించగా తోటపల్లిగూడూరు, ఇందుకూరుపేట, ముత్తుకూరు, దొరవారిసత్రం, నెల్లూరులోని పలు మండలాల్లోని పొలాల్లో మోటార్లు దొంగిలించి అమ్మేసినట్లు విచారణలో తేలిందని కొంత వరకు మోటార్లను వారి వద్ద నుంచి రికవరి చేసినట్లు తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## పేదరికం లేని సమాజం చంద్రన్న ఆశయం



**వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త** రాష్ట్రంలో పేదరికంలోని సమాజం ని ర్మించాలన్నది ముఖ్యమంత్రి చంద్ర బా బునాయుడు ఆశయమని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జీబీకే ఆర్‌ఎస్‌టీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పం పిణీ చేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేషన స్తానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కాలనీలో కలియతిరిగాడు. ఆ ప్రాంత వాసులకు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక కుటుంబ పెద్దలా అందరిని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని వికలాంగులు వితంతువు, డయాలసిస్ పేషెం ట్ల పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసు కువచ్చారు. ఆ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందిం చారు. అదే విధంగా ఆ కాలనీలో విద్యుత్ షాక్‌కు గురైన బాధితుడిని పరామర్శించారు. సంబంధిత అధికా రులతో మాట్లాడి వైద్యం అందించాలని తెలియజేశారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో ఇచ్చిన రూ.4వేలు పింఛన్లను ప్రతి నెల ఒకటో తేదీన అందజేస్తున్నామని తెలిపారు. త్వరలోనే రోడ్లన్నీ యుద్ద ప్రాతిపదికన వేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో యువనేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, సర్పంచ్ నల్లగొండ సృజన, మాజీ కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కదిరి రంగారావు, ఎంపీటీసీ సభ్యురాలు యాకసిరి భవాని, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, వసంతరావు, దేగ మధు యాదవ్, తిరుపతి ఆచారి, ఎంపీడీఓ శ్రీనివా సులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కూటమి పాలనలో పెన్షన్ దారుల కళ్లల్లో ఆనందం

### - టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు



**ముత్తుకూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త** కూటమి పాలనలో పెన్షన్ దారుల పెన్షన్ తీసుకుంటుంటే వారి కళ్లల్లో ఆనందం చూస్తున్నామని పిడతా పోలూరు టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు అన్నారు. మంగ ళవారం పిడతాపోలూరు పంచాయితీలో అధికారులు పంపిణీ చేస్తున్న పెన్షన్లను దగ్గరుండి పర్యవేక్షించారు. అధికారులతో కలిసి పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు. మా ట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకెళ్తుందని లోటు బడ్జెట్ ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు, పెన్షన్లను ప్రతి నెల 1వ తేది డోరు కొట్టి తెల్లవారు జామున పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అధికారులు తెల్లవారు జామున పెన్షన్లు పంపిణీ చేస్తున్నారని వారిని అభినందించారు.

## సామాజిక తనిఖీల్లో రూ. 13 లక్షల 13 వేల 625 రికవరీ

### - పిడి గంగ భవాని




**కొడవలూరు విడవలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండలంలో జరిగి న మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం 24 పంచాయతీల్లో తనిఖీలు చేసి పూర్తి నివేదిక స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సామాజిక ప్రజా వేదికలో పిడి గంగాభవాని ఆధ్వర్యంలో డిఆర్పీలు వెల్లడించారు. తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023- 24 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ నిర్వహించారు. 4కోట్ల 93 లక్షల పనులు జరిగినవి వాటికి 13 లక్షల 13 వేల 625 రూపాయలను రికవరీ కు ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి మృదుల, ఎస్ ఓ సిఓ సతీష్ బాబు, డి వివో విజయలక్ష్మి, ఏపీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీడీవో సుబ్బారావు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది రాజశేఖర్, సోఫియా సుల్తాన్, భాష, తారక్, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మెట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ నమోదు పొడిగింపు : తహసిల్దార్



**కొడవలూరు విడవలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండలంలోని రేషన్ సరుకులు పొందే రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ నమోదు ప్రక్రియ ఈనెల వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించినట్లు తాహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి మంగళవారం తెలిపారు. మండల ప్రజలు కు ప్రభుత్వం మంచి ఆలోచనతో కార్డుదారులకు మేలు జరగాలని సంకల్పంతో ఏప్రిల్ 30 వరకు సమయాన్ని పొడిగించింది. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని రేషన్ డీలర్ల వద్ద ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు.

## జనవాణి లో వినతులు స్వీకరించిన టిడ్కో చైర్మన్ వేములపాటి



**నెల్లూరు , ఏప్రిల్1 ప్రభాతవార్త** విద్య జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, జిల్లా పార్టీ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ పాల్గొని ప్రజలనుండి వినతులని స్వీకరించారు. అప్పటికప్పుడు ఉన్నతస్థాయి అధికారులతో మాట్లాడి సమస్యల సాధనకు కృషిచేయాలని తెలియజేశారు. ఈ సందర్బంగా వేములపాటి మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిస్కారం కోసం తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం రాష్ట్రావ్యాప్తంగా నిర్వహిస్తున్న జానవాణి ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాము స్వీకరించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించేదుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం చలసాని హేమంత్ కుమార్ అనే బాధితునికి వైద్య ఖర్చుల నిమిత్తం తన వంతు తక్షణ సాయంగా 10,000 రూపాయలు సొంత నిధులనుండి అజయ్ కుమార్ అందించి మనవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, లీగల్ సెల్ ప్రతినిధులు నరసింహ , చివుకుల శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో పొగాకు బ్యారన్ దగ్ధం

### - 4లక్షలు ఆస్థినష్టం





మర్రిపాడు, ఏప్రిల్1,ప్రభాతవార్త: మండల కేంద్రమైన మర్రిపాడు లో ఒక పొగాకు బ్యారన్ మంగళవారం దగ్ధమైంది. మర్రిపాడుకు చెందిన గంగినేని విజయమ్మ, గంగినేని సుబ్బమ్మలకు చెందిన పొగాకు బ్యారన్లను స్థానిక రైతు ముప్పాళ్ళ వెంగయ్యకు లీజుకు ఇచ్చారు. బ్యారన్‌లో క్యూరింగ్ జరుగుతున్న సమయంలో పొగాకు ఆకు వేడి గొట్టంపై పడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో బ్యారన్‌లో ఉన్న పొగాకు బ్యారన్ సామాన్లు పూర్తిగా మంటల్లో కాలిపోయాయి. సంఘటనా సమాచారాన్ని మర్రిపాడులోని అగ్నిమాపక కేంద్రానికి అందించారు. దీంతో ఫైర్‌స్టేషన్ సిబ్బంది సంఘటనా ప్రాంతానికి చేరుకొని మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. ఈలోపే ఆస్థినష్టం భారీగా సంభవించింది.

## కరెంటు స్తంబాలు వేశారు - వీధిలైట్లు మరిచారు



**మనుబోలు ఏప్రిల్ 1 ప్రభాతవార్త** రోడ్డు చూస్తే గుంటలమయం.... పైగా వీధి లైట్లు లేవు.... ఇది పిడూరు గ్రామ పంచాయితీ పరిస్థితి మనుబోలు జాతీయ రహదారి నుండి పిడూరు గ్రా మానికి వెళ్లేలంటే సుమారు 2 కిలో మీటర్లు దూరం ఉంటుంది రోడ్డు చూస్తే గుంటల మయం నిత్యం గ్రామ ప్రజలు వారివారి పనుల రిత్యా మను బోలుకి వస్తువుంటారు. రవాణా సౌక ర్యం కూడా తక్కువ కావడంతో అధిక సంఖ్యలో ప్రజలు నడిచే వెళుతుంటా రు. గత 3 నెలల క్రితం కరెంటు స్తంబాలను మార్చారని కాని ఇప్పటి వరకు ఎక్కడా వీధి లైట్లు వేయలేదని లైట్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఎవ్వరు స్పందించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుకి ఇరువైపులా పొలాలు కావడంతో రాత్రి వేళ్ళల్లో నడిచి వెళ్లాలంటే పాములు తిరుగుతున్నాయని గ్రామ ప్రజలు ముఖ్యంగా మహిళలు ముసలివారు భయాందోళన చెందుతున్నారని సంబందిత అధికారులు స్పందించి కనీసం వీధి లైట్లు అయినా వేయాలని ప్రజలు కోరుతున్నారు.


## నేత్రదానం చేసిన వైవి సుబ్బారావు



**కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** కావలి పట్టణ కొత్తబజారులో నివసిస్తున్న ఏల్చూరి వెంకట సుబ్బారావు(80) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన నేత్రాలను అభయం దంపతులు ఈవీఎస్, శ్రీవాణిలు వా సవి వనితా లెజెండ్ ప్రెసిడెంట్ దుగ్గిశెట్టి హేమలతల సహకారంతో కుటుంబసభ్యులు ఏల్చూరి వెంకటేశ్వర్లు (వెంకట్) అంగీకారంతో నేత్రాలను దానం చేశారు. ఎల్‌వి ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నిషియన్ సునీల్ నేత్రాలను సేకరించి వారికి సర్టిఫికెట్‌ను అదచేశారు. ఈ సందర్భంగా అభయం స్వచ్ఛంద సేవాసంస్థ బాధ్యులు ఈవీఎస్, శ్రీవాణి దంపతులు మాట్లాడుతూ మరణానంతర నేత్రదానం చేయాలన్నారు. దీనివల్ల మరో ఇద్దరికి చూపు కల్పించినట్లవుతుందన్నారు.

## ఘనంగా కృష్ణ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల

### వార్షికోత్సవ వేడుకలు




**నెల్లూరు**,ఏప్రిల్ 1 ప్రభాతవార్త విద్య మంగళవారం నగరంలోని స్థానిక సిపిఆర్ కళ్యాణమండపంలో కృష్ణ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల 17 వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో విక్రమ సింహపురి యూని వర్సిటీ వైస్ ఛాన్సర్ అల్లం శ్రీనివాసరావు,కృష్ణ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి , ఎమ్మె ల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ రానా ప్రమోద్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వియస్‌యూ వైస్‌చాన్సలర్ అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ కృష్ణ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు.గత 17సంవత్సరాలుగా . విద్యార్థులకు సేవలందించడం అభినందనీయమన్నారు.కృష్ణ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఆర్‌వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కృష్ణ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావు హాజరు అవ్వడం సంతోషకరమన్నారు. తమ విద్యాసంస్థలు గత 17 సంవత్సరాలుగా విద్యార్థులకు అత్యుత్తమ సేవలు అందిస్తుందని తెలిపారు.ఇటీవల తమ కళాశాలకు NAAC B++ గ్రేడ్ రావడం కళాశాలలో నాణ్యమైన సేవలకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణ చైతన్య విద్యాసంస్థలను ప్రారంభించి 27 సంవత్సరాల అయిందని, అందులో భాగంగా కృష్ణ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రారంభించి 17 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నామని తెలిపారు.అల్లం శ్రీనివాసరావు గారి సారధ్యంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ భవిష్యత్తులో మరింత ఉన్నతంగా వెలుగొందాలని ఆకాంక్షి ంచారు. తమ కళాశాల న్యాక్ B++ గ్రేడ్ ను సొంతం చేసుకోవడం ఎంతో సంతోషకరమని భవిష్యత్తులో న్యాక్ ఏ ప్లస్ ప్లస్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం యూనివర్సిటీ వైస్ ఛాన్స లర్ అల్లం శ్రీనివాసరావును అధ్యాపక సిబ్బంది ఘనంగా సన్మానించారు.పీజీలో యూనివర్సిటీ మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు వి ఎస్‌యు విసి గోల్డ్ మెడల్ అందజేసి అభినందించారు. పీజీ కళాశాల డీన్ టి.జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ యం ప్రసాద్,హెచ్ ఓ డి లు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు